# మనం
# మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం । 21 । మార్చి । 2026 పేజీలు: 6






## నాచగిరి పురోహితుడికి విశిష్ట ఉగాది పురస్కారం

వర్గల్ మార్చ్ 20 మనం న్యూస్: నాచగిరి లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర పురోహితులు యాయవరం నాగరాజ్ శర్మ కు రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వ విశిష్ట ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దేవాదాయ కమిషనర్ హనుమంతరావు చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఆధ్యాత్మిక రంగంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ గౌరవాన్ని అందించింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం తనను గుర్తించి ఈ పురస్కారాన్ని అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారంతో మరింత బాధ్యతతో తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

*జిల్లాలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య స్పష్టం చేశారు. నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలను పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.*




## పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు
# అనుమతి లేదు

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, మార్చి 20 మనం న్యూస్ ప్రతినిధి : జిల్లాలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య స్పష్టం చేశారు. నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలను పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, ఎంఈఓలు, డిపార్ట్మెంటల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె దిశానిర్దేశం చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకురావద్దని, కేంద్రంలో ఉన్న సిబ్బంది సహా ఎవరి వద్దా మొబైల్ ఫోన్లు ఉండకూడదని స్పష్టం చేశారు.పరీక్ష ప్రారంభానికి ముందు ప్రతి హాలును క్షుణ్ణంగా పరిశీలించి చూడాలని సూచించారు. అన్ని -మిగతా 2లో

### బడ్జెట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలు పూర్తిగా
## నిరాశపరిచాయి

ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

2





2

### నేడు జహీరాబాద్‌లో ఈద్-ఉల్- ఫీతర్
## రంజాన్ పర్వదినం

ముస్తాబైన ఈద్గా మైదానం, ఉదయం 9 గంటలకే ఈద్ నమాజ్

### కాంగ్రెస్ ప్రభుత్వం
## ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి.

2





## నేడు జహీరాబాద్‌లో ఈద్-ఉల్- ఫీతర్ రంజాన్ పర్వదినం

**ముస్తాబైన ఈద్గా మైదానం, ఉదయం 9 గంటలకే ఈద్ నమాజ్**

జహీరాబాద్ మార్చి 20 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని సుభాష్ గంజ్ ప్రాంతంలోని బూఈద్గా' ను ముస్తాబైనది. శనివారం రోజ (ఈనెల 21) ఉదయం 8 గంటలకు పవిత్ర రంజాన్ మాస ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించ నున్నారు. అనంతరం ఉదయం 9 గంటలకు సామూహికంగా ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ప్రార్థనలు జరపనున్నారు. తదనంతరం 'ఖుద్బా' చదువుతారు, దువా చేస్తారు, ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియ జేసుకుంటారు.

## బడ్జెట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలు పూర్తిగా నిరాశపరిచాయి

**ఎమ్మెల్యే చింత ప్రభాకర్.**



సంగారెడ్డి మార్చి 20 మనం న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్రంగా మండిపడ్డారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశలు ఆశయాలు ఆకాంక్షలను ఈ బడ్జెట్ పూర్తిగా విరాశపరిచిందని విమర్శించారు ముఖ్యంగా రైతులు, యువత, నిరుద్యోగులు, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి స్పష్టమైన లాభాలు కలిగించే విధంగా బడ్జెట్లో ప్రణాళికలు లేవని ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు కేవలం కాగితాలకే పరిమితమైపోయాయని గతంలో ఇచ్చిన హామీలను కూడా పూర్తిగా అమలు చేయ లేదని మనిపడ్డారు రైతు రుణమాఫీ, ఉద్యోగాల భర్తీ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలపై బడ్జెట్లో స్పష్టత లేకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందని అన్నారు ఇక విద్యా వైద్యం మౌలిక వసతులు అభివృద్ధి వంటి రంగాలకు మా తగినంత నిధులు కేటాయించలేదని అన్న బడ్జెట్లో ప్రకటించిన గణాంకాలు వాస్తవ పరిస్థితులకు సరిపోలడం లేదని ఈ ప్రజలను మభ్య పెట్టే ప్రభుత్వమని ఆరోపించారు. ప్రజా ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకి ప్రాధాన్యతను ఇచ్చారని ఆరోపించారు మొత్తంగా బడ్జెట్ ప్రజల అభివృద్ధికి దోహదం చేయడానికి ఇది నిరాశ బడ్జెట్ గా మిగిలిపోతుందని విమర్శించారు.

# పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతి లేదు

మొదటి పేజీ తరువాయి

కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు తెలిపారు.

ప్రతి పరీక్ష కేంద్రానికి ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి సంఘటనలు జరిగినా సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్, ఎంఈఓలదే బాధ్యత అని స్పష్టం చేశారు.

సబ్జెక్ట్ టీచర్లను క్లరికల్ సిబ్బందిగా ఉపయోగించి

న్నట్లయితే వారిని వెంటనే రిలీవ్ చేసి ఎస్జీటీ కేడర్ ఉపాధ్యాయులను నియమించాలని ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ షీట్లను క్లోజ్డ్ వాహనాలలో సురక్షితంగా తరలించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని




అధికారులను అడిగి తెలుసుకొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓలు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపాట్మెంటల్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**




సంగారెడ్డి మార్చి 20 మనం న్యూస్ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఎన్నో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఇచ్చిన హామీలను ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేదని అన్నారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, వయోవృద్ధులకు పెన్షన్, వితంతువుల పెన్షన్ షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి. రైతులకు రైతు భరోసా భూ సమస్యలు వెంటనే పరిష్కారం కీలక అంశాలు ఇంకా అమలు చేయడం లేదని రాష్ట్ర ప్రజలు ఈ పథకాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు రైతులకు రైతు భరోసా అందక తీవ్ర ఇబ్బందులకు పడుతూ అప్పులు చేయాల్సి వస్తుందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలను వెంటనే



నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి పేరుతో ప్రజల నుండి భూ సమస్యలపై ఎన్నో ఫిర్యాదులు తీసుకోవడం జరిగిందని వాటిని ఇప్పటివరకు కూడా సమస్యలను పరిష్కారం కాలేదని విమర్శించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బద్ధ మైపాల్ రెడ్డి, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రవీందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే, అదిరి రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి పోచారం రాములు, షాబాద్ రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య రాజశేఖర్ రెడ్డి దోమల విజయ్ కుమార్ మందుల నాగరాజు తులసి ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**- చెప్పేది ఒక్కటి చేసేది ఒక్కటి**
**- కనీసం తాము ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం లేదు అని టజీజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ అన్నారు**
**- బడ్జెట్లో విద్యారంగానికి మొండి చెయ్యి.**

నేడు కొండాపూర్ మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్లో విద్యారంగంపై చేసిన ప్రకటనలు వాస్తవ పరిస్థితులకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) రాష్ట్ర కమిటీ తీవ్రంగా విమర్శించింది.

ఆర్థిక మంత్రి ప్రసంగంలో భారీ హామీలు, గొప్ప పదజాలం వినిపించినా, క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపలేదు.

బడ్జెట్ ప్రసంగంలో నాణ్యమైన విద్య, అంతర్జాతీయ ప్రమాణాలు, డిజిటల్ అభివృద్ధి వంటి మాటలు పదే పదే వినిపించినా, అవి కేవలం అంకెల గారడీ మాత్రమేనని ఎస్.ఎఫ్.ఐ అభిప్రాయపడింది. వాస్తవానికి మొత్తం రాష్ట్ర బడ్జెట్ 3,24,234 కోట్లలో లో విద్యారంగానికి కేటాయించిన వాటా 26,674 కోట్లు (8.22%) ఇది కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో మొదటి బడ్జెట్లో 15% కేటాయింపు చేస్తామని ఇచ్చిన హామీని పూర్తిగా ఈ బడ్జెట్లో కూడా విస్మరించింది కనీసం 10 శాతానికి కూడా చేరుకోకపోవడం ప్రభుత్వం మాటలకూ, చేతలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని బహిర్గతం చేస్తోంది.

ప్రభుత్వం యూనివర్సిటీల అభివృద్ధిపై గొప్పలు చెప్పుకుంటున్నా, ఉస్మానియా, కాకతీయ వంటి విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతుల కొరత తీవ్రమైన స్థాయిలో ఉంది. గత బడ్జెట్లో ప్రకటించిన నిధులు కూడా విడుదల కాలేదు. నేడు మళ్లీ అదే యూనివర్సిటీలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం అనడం విద్యార్థులను మోసం చేయడమేనని ఎస్.ఎఫ్.ఐ భావిస్తోంది. గతంలో కోఠి మహిళ యూనివర్శిటీకి నిధులు కేటాయింపులు చేసిన ఖర్చు చేయలేదు. మళ్ళీ 400 కోట్లు ఈ బడ్జెట్లో కేటాయింపు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇచ్చిన 1000 కోట్లు తప్ప కొత్త కేటాయింపు లేదు. మిగతా యూనివర్శిటీలు కూడా మెరుగైన వసతి, నూతన భవనాలు, లైబ్రరీ, అభివృద్ధి కోసం నిధులు కేటాయింపు చేయలేదు.ఉన్నత విద్యపై సవతి తల్లి ప్రేమ కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తోంది.

మండలానికి ఒక్క ఇంటర్నేషనల్ పాఠశాల అని ప్రకటించిన, కేవలం తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అని అన్నారు తప్ప విద్యాకమిషన్ సిఫార్సు తగినట్లు బడ్జెట్ కేటాయింపులు లేవు. 5000 కోట్లు కేటాయింపు చేసి చేతులు దులుపుకొన్నారు. అసలు పాఠశాలలు మూసివేసే ఈ పాఠశాలలు పట్ల ప్రభుత్వం వీటిని కొనసాగించేలా నిర్ణయం తీసుకోవడం దుర్మార్గపు చర్యగా ఎస్ఎఫ్ఐ భావిస్తోంది.

బడ్జెట్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలపై ప్రభుత్వం 4,343కోట్లు కేటాయింపు చేస్తామని చెప్పారు కానీ గత బకాయిలు భారీగా పేరుకుపోయిన వాటి గురించి ప్రస్తావన లేదు.ఈ సంవత్సరం ఫీజులు మళ్ళీ అదనంగా ఉంటాయి.సుమారు రూ. 9,500 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినా, వాటి చెల్లింపుపై స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని ఎస్ఎఫ్ఐ విమర్శిస్తుంది.

ఉపాధి అంశంలోనూ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఎస్.ఎఫ్.ఐ ఆరోపించింది. బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన నియామకాల సంఖ్యలు వాస్తవానికి గతంలో ప్రారంభమైన ప్రక్రియలే తప్ప కొత్త అవకాశాలు కావని స్పష్టం చేసింది. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, స్కిల్ డెవలప్మెంట్ పేరుతో బాధ్యత తప్పించుకోవడం దారుణమని పేర్కొంది.

ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కానీ బడ్జెట్లో 100 కోట్లు రెనోవేషన్ కోసం కేటాయింపు చేశారు. ఈ 100 కోట్లతో హస్టల్స్ ఎలా బాగుపడతాయని. ప్రశ్నిస్తుంది ఎస్ఎఫ్ఐ. గురుకుల అద్దె భవనాలు, కెజిబివిలు అదనపు బిల్డింగ్స్, సంక్షేమ వసతిగృహాల మౌళిక సదుపాయాలు ఈ అంశాలపై సరైన ప్రస్తావన లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎస్.ఎఫ్.ఐ విమర్శించింది. వర్షం వస్తే కురిసే హాస్టల్ గదులు, తగిన ఆహారం లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల పరిస్థితి గురించి



ప్రభుత్వం ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది.

మొత్తానికి, బడ్జెట్ విద్యారంగంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి లేకపోవడాన్ని స్పష్టంగా చూపిస్తోందని ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ అభిప్రాయపడింది.

అలాగే గతం కంటే మొత్తం బడ్జెట్ పెరిగినప్పుడు విద్య రంగానికి కూడా బడ్జెట్ పెంచాలని గత బడ్జెట్ కు ఈ బడ్జెట్ కు పెంచినట్లు కనిపించేది కానీ విద్యకు తీవ్ర మెండిచెయ్యి చుపారని. ఎస్ఎఫ్ఐ భావిస్తోంది. ఇంటర్ విద్యార్థులు మధ్యాహ్నం భోజనం., 118 ఎసిటి(ఐటిటి )విద్యార్థులకు నెలకు 2000/- స్కాలర్ షిప్స్ సాయం,బాగానే ఉన్నా ఆచరణలో అమలు చేయాలని అన్నారు.

తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 30% నిధుల కేటాయింపులు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల తక్షణ చెల్లింపులు చేయాలి.ప్రభుత్వ యూనివర్సిటీలకు తక్షణ నిధుల విడుదల చేసి, ఖాళీగా ఉన్న టీచర్, మరియు అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తుంది.

ప్రభుత్వం ఇప్పటికైనా మాటలకే పరిమితం కాకుండా, విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ డిమాండ్ చేసింది. రాష్ట్ర బడ్జెట్లో విద్యకు అన్యాయం పై రేపు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయాలని పిలుపునిస్తుంది. విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు.

## బొల్లారం డివిజన్ పరిధిలో ఘనంగా ఉగాది వేడుకలు

ఐ డి ఏ బొల్లారం,మార్చి 19 (మనం న్యూస్ )బొల్లారం డివిజన్ పరిధిలో ని స్థానిక హనుమాన్ దేవాలయంలో తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ వేడుకలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, పండితులు,గ్రామ పురోహితులు భక్తుల సమక్షంలో నూతన పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు. రానున్న శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రకృతి వైపరీత్యాలు తగ్గుముఖం పట్టి, సకాలంలో వర్షాలు కురుస్తాయని పండితులు ఈ సందర్భంగా వెల్లడించారు.ముఖ్యంగా ఈ ఏడాది వర్షపాతం ఆశాజనకంగా ఉండటం వల్ల చెరువులు, కుంటలు



నిండి భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని, దీనివల్ల పంటపొలాలు పచ్చగా కళకళలాడుతాయని తెలిపారు. వరి, పత్తి వంటి వాణిజ్య పంటలు రైతులకు ఆశించిన స్థాయిలో లాభాలను చేకూరుస్తాయని, పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉంటుందని పంచాంగం ద్వారా వివరించారు. ఇక రాశి ఫలాల విషయానికి వస్తే.. గ్రహగతుల మార్పుల వల్ల వివిధ రాశుల వారికి ఆదాయ వ్యయాలు మిశ్రమంగా ఉంటాయని,కొన్ని రాశులవారికి అదృష్టం వరిస్తే మరికొన్ని రాశులవారు ఆరోగ్య విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు.గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

మనం న్యూస్,రాయికోడ్ మార్చి 20: సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల మార్కెట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నాఫెడ్ మరియు మార్క్ ఫడ్ ఆధ్వర్యంలో శుక్రవారం శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శనగల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వినయ్ చేతులమీదుగా పూజాకార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు తమ పంటను అమ్మి నష్టపోకుండా కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని తెలిపారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శనగలకు క్వింటాలుకు 5875 రూపాయల కనీస మద్దతు ధర ఉందని కనీస మద్దతు ధర రావాలంటే తేమ 14 శాతం కన్నా



తక్కువగా ఉండాలని తక్కువ తేమ శాతం ఉన్న శనగలకు ఆశించిన మద్దతు ధర పొందొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కేదారినాథ్ పాటిల్,యేసయ్య,డిసిఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్,నల్లంపల్లి సొసైటీ చైర్మన్ నాగి శెట్టి, మాజీ జడ్పీటీసీ మల్లిఖార్జున్ పాటిల్,సీనియర్ నాయకులు బస్వరాజ్ పాటిల్,జ్ఞానేశ్వర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,పలువురు నాయకులు,ఏఓ సారిక,పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



సంగారెడ్డి మార్చి 20 మనం న్యూస్ ప్రతి నిధి : సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ముస్లిం సోదరులు, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక సాధనతో కూడిన రంజాన్ పర్వదినం సమాజంలో శాంతి, సౌహార్ధం, సోదరభావాన్ని పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం మనలో సేవాభావాన్ని, పరస్పర సహకారాన్ని పెంపొందించే పవిత్రమైన కాలమని ఆయన అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ప్రేమతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రంజాన్ పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యాన్ని నింపాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, సంగారెడ్డి ప్రజలందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు.

# ఈ నెల 22 న నర్మెట రైతు సదస్సును విజయవంతం చేద్దాం

**రూ' 9 వేల కోట్ల రైతు భరోసా నిధుల విడుదల**

**అంబర్పేట్ సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**



వర్గల్ మార్చ్ 20 మనం న్యూస్:నర్మెట్ట లోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 22వ తేదీన ప్రారంభించి రైతులకు అంకితం చేయనున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూాకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం వర్గల్ మండలం అంబర్ పేటలో సర్పంచ్ భాగ్యలక్ష్మి కుమార్ యాదవ్ తో కలిసి సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సిద్దిపేట జిల్లాతో పాటు సమీప ప్రాంతాల అన్నదాతలు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయగా, ఫ్యాక్టరీ ప్రారంభంతో వారు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రైతు సంబరాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, నియోజకవర్గం నుండి రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అయితే అదే రోజున సీఎం రేవంత్ రెడ్డి రూ 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్లు చెప్పారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వరితో పాటు ఆయిల్ ఫామ్ పంట సాగుకు అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ సబ్సిడీలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల మెప్పు పొందుతున్నట్లు గుర్తు చేశారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అడిగిన అభివృద్ధి పథకాలు, నిధులు మంజూరి చేస్తుండగా, అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రూ 5 కోట్ల 41 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణా చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను పేదలౌదరికి చేర్చుతుండగా, వాటిని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, కాంగ్రెస్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెంకటేష్, మాజీ ఎంపీటీసీ నీల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పేదోళ్ల సొంతింటి కలను నిజం చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యం

జహీరాబాద్ మార్చి 20 మనం న్యూస్: మొగుడంపల్లి మండలం లోని మీర్జంపల్లి తండాలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్య క్రమం జరిగింది. ఈ నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రధాన ద్వారానికి రిబ్బన్ కట్ చేసి, కిరణ్ బాయి కృష్ణ గృహంలోకి ప్రవేశింపచేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ చేతుల మీదుగా ప్రారంభించారు.

తదుపరి గృహ యజమానులు రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు.ఇళ్ళ నిర్మాణానికీ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రధాన్యత ఇస్తుంది. పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఆత్మ గౌరవంతో జీవించటానికి గృహాలను అందజేయడం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పథకం.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సుభాష్ , ఉప సర్పంచి సుబాష్, మొగుడంపల్లి సర్పంచి రాజు, గౌసాబాద్ తండా సర్పంచి నారాయణ, మొగుడంపల్లి మండలం మహిళా నాయకురాలు మారుణి బాయి, సీతా బాయి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జమాల్పూర్ గ్రామ ప్రజలు కోలాటాలతో ఉగాది ఉత్సవాలను జరుపుకున్నారు




మనం న్యూస్ రాయికోడ్ మండలం మార్చి 20 సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని ఖాన్జమల్పురం గ్రామంలో ఉగాది ఉత్సవాలు-గురువారం రోజు కోలాటాలతో ప్రజల సమక్షంలో ప్రతియేటలాగా పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకున్నారు

హనుమాన్ మందిర్ భజన మండలి వారందరూ కూడా ఇందులో పాల్గొని కోలాటాల ఆటా పాటలతో వేడుకలను దిగ్విజయపరిచినారు గ్రామ ప్రజలందరూ ఈ ఆటలను చూసి ఆనందపడినారు.

## ఏడాకులపల్లిలో శనగల కొనుగోలు మద్దతు ధరతో కేంద్రం ప్రారంభించిన సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి



ఝరాసంగం మనం న్యూస్ మార్చ్ 20: సంగారెడ్డి జిల్లా నాఫెడ్ వారిచే మార్క్ఫెడ్ వారి ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రం ఏర్పాటు. ఏడాకులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో శనగల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి. ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలు 5875/ రూపాయలు. కావున రైతులు దళారుల వద్దకు తీసుకోనిపోయి మోసపోకుండా రైతులు సోయబీన్ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేషం , ఏడాకులపల్లి గ్రామ రైతులు శ్రీనివాస్, సంగారెడ్డి., బద్రి వెంకట్., బీరప్ప. పోలీస్ నాగేశ్వర్. గొల్ల బస్వారాజు చాకలి వెంకన్న. సొసైటీ సీఈఓ శ్రీశైలం, వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## నీటి ఎద్దడి లేకుండా చర్యలు:సర్పంచ్



మనం న్యూస్,రాయికోడ్ మండలం మార్చి 19: వేసవిలో గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నట్టు సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం శంశోద్దీన్ పూర్ గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్ తెలిపారు.గురువారం గ్రామంలో వినియోగంలో లేని పురాతన మంచినీళ్ళ బావిని శుభ్రం చేయించి నూతన మోటార్ ను బిగించి గ్రామంలో నీటిని సరఫరా చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుకారాం,వార్డ్ మెంబర్ రాములు,హోటల్ వీరేశం,పెద్దలు పెద్దోడ్ల నారాయణ,టోపోల రాములు,నాగభూషణం,సినగల రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## అలరించిన నల చక్రవర్తి నాటక ప్రదర్శన

మనం న్యూస్,రాయికోడ్ మార్చి 20: పరాభవ నామ సంవత్సరం(ఉగాది) ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో గురువారం నలచక్రవర్తి పౌరాణిక నాటకం మొదటి భాగాన్ని ప్రదర్శించారు, నాటకంలోని పాత్రధారులు తమ నటనతో ఆకట్టుకున్నారు, వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి నాటకంను ఆసక్తిగా తిలకించారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోరును వేయించిన సర్పంచ్



మనం,రాయికోడ్ మండలం మార్చి 20: సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సింగీతం గ్రామంలోని 2వ వార్డులో నీటి సమస్య ఉందని వార్డు ప్రజలు సర్పంచ్ శ్రావణి నిరంజన్ కు తెలియజేయడంతో సానుకూలంగా స్పందించి గురువారం ఉగాది రోజు నాడు పోచమ్మ దేవాలయం వద్ద పూజాకార్యక్రమాలు నిర్వహించి బోరును వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రావణి నిరంజన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నీటి సమస్య లేకుండా చూస్తున్నామని గ్రామంలో ఎక్కడైనా నీటి సమస్య ఉందని తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

# జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు దిశగా కీలక అడుగు

సంగారెడ్డి,మార్చి 20 మనం న్యూస్ ప్రతినిధి :- సంగారెడ్డి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు శ్రీకారం చుట్టగా, సంబంధిత సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రోగుల పూర్తి వైద్య వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.

జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు సంబంధించి డాటా ఎంట్రీ ఆపరేటర్లు, మెడికల్ ఆఫీసర్లు, స్పెషలిస్ట్ డాక్టర్లకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, సంగారెడ్డి డివిజన్లో పైలెట్ ప్రాజెక్టుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ను ప్రారంభిస్తున్నామని, జీజీహెచ్, జోగిపేట్, పటాన్చెరు ఏరియా ఆసుపత్రులు, సదాశివపేట సీహెచ్సీతో పాటు సంగారెడ్డి డివిజన్ పరిధిలోని 15 పీహెచ్సీలలో సోమవారం నుంచి ఈ ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని సూచించారు.సంబంధిత సిబ్బంది తమ సిస్టమ్స్, మొబైల్ ఫోన్లలో అవసరమైన సాఫ్ట్వేర్ లేటెస్ట్ వెర్షన్లో ఉందో లేదో ముందుగానే పరిశీలించాలని, అందరికీ లాగిన్ సదుపాయం ఉండేలా



చూసుకోవాలని సూచించారు. ఇంటర్నెట్ సౌకర్యం లేని చోట వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

రోగి ఆసుపత్రికి వచ్చిన మొదటి దశ నుంచి చికిత్స పూర్తయ్యే వరకు ఓపీ, మెడికల్ ఆఫీసర్, ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాల్లో రోగి వైద్య చరిత్రను డిజిటల్ రూపంలో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలన్నారు

జిల్లాలో అమలు చేయనున్న ఈ పైలెట్ ప్రాజెక్టును విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఎంఅండ్హెచ్ఓ వసంతరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డాక్టర్ శశాంక్, స్పెషలిస్ట్ డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.







# నేత్ర పర్వంగా శతఘటభిషేకం

## నాచగిరిలో బ్రహ్మోత్సవాలు సంపూర్ణం

వర్గల్ మార్చ్ 20 మనం న్యూస్: నాచగిరి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శతఘటభిషేకం నేత్ర పర్వంగా ఘనంగా నిర్వహించారు. ఈనెల 8వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఆలయంలో అత్యంత వైభవంగా స్వామివారికి ప్రత్యేక పూజలు తో పాటు వివిధ రకాల సేవలపై ఊరేగింపులతో ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్తా, ఆలయ కార్య నిర్వహణ అధికారి రంగాచారి, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. అలాగే యాగశాలలో పూర్ణాహుతితో హోమాన్ని పరిసమాప్తం చేశారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని భక్తుల సమక్షంలో పంచాంగ శ్రవణాన్ని గోపాల కృష్ణ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన భక్తులు, ప్రముఖులకు ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం

జహీరాబాద్ మార్చి20 మనం న్యూస్: పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. జహీరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్ నేత పూజ కార్యక్రమం చేపట్టగా స్థానిక వేద పండితులు వేణు పంతులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. రాశుల వారీగా ఆదాయ వ్యయాలను వివరిస్తూ, పద్మశాలీయుల సందేహాలను నివృత్తి చేశారు. సంవత్సర ఆరంభంలో ధరల పెరుగుదల ఉన్నప్పటికీ మధ్య కాలంలో ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ రమేశ్,ఉపాధ్యక్షులు దండి విఠల్, కనుకుంట్ల నర్సిములు, సలహాదారులు దోమల పండరి, పండాల ప్రభు, దార మధు, జట్ల శివకుమార్,సభ్యులు ఎన్నం రఘు, సగ్గం చంద్రశేఖర్, శివరాం రమేశ్, ఇంజమూరి మల్లేశంలతో పాటు నామాల సునీల్, బత్తుల స్వప్నిల్, మరెల్లి వెంకటయ్య, మధు, సుధీర్ బండారి,విఠల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పద్మశాలి యువతీ, యువకులు ఉగాది సందర్భంగా



కోలాట కార్యక్రమాన్ని నిర్వీఘ్నంగా నిర్వహించారు. కన్నుల పండు వగా సాగిన ఈ కార్యక్రమం ఆద్యంతం రసకందాయకంగా సాగింది.







# తన సొంత నిధులతో రంజాన్ తోఫా పంపిణీ చేసిన నూతన సర్పంచ్, మాజీ సర్పంచ్

ఝరాసంగం మనం న్యూస్ మార్చ్ 20: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గం, ఝరాసంగం మండలం, తుమ్మనపల్లి గ్రామానికి కొత్తగా ఎన్నికైన సర్పంచ్ నజియా అంజుమ్ షేక్ సోహైల్ మరియు మాజీ సర్పంచ్ పి. నవాజ్ రెడ్డి శుక్రవారం తన సొంత నిధులతో గ్రామంలో రంజాన్ తోఫా (బహుమతి కిట్లు)ను ఘనంగా పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం మరియు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంయుక్తంగా ఈ బహుమతులను వార్డులలోని ముస్లింల సోదర, సోదరీమణులకు అందించారు.


ఈ సందర్భంగా సర్పంచ్ నజియా అంజుమ్ షేక్ సోహైల్ మాట్లాడుతూ, పండుగ సందర్భంలో పేద ముస్లిం కుటుంబాల జీవితాల్లో ఆనందాన్ని నింపేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తం. ప్రజల కోసం నా వంతు సేవ చేస్తూనే ఉంటాను, అని తెలిపారు. మాజీ సర్పంచ్ పి. నవాజ్ రెడ్డి కూడా తన సొంత ఖర్చుతో కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, ప్రతాప రెడ్డి, ఇస్మాయిల్ సాబ్, షరీఫ్ పటేల్, చాంద్ పాషా, ఇస్మాయిల్, రవీందర్ రెడ్డి, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరుపుకున్న అల్లమా ప్రభు దేవుని జయంతోత్సవాలు

జహీరాబాద్ మార్చి 20 మనం న్యూస్: ప్రప్రథమ శూన్య పీఠాధిపతి అల్లమా ప్రభు దేవుని జయంతోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలు స్థానిక లింగాయత్ సమాజ్ వారి ఆధ్వర్యంలో శ్రీ బసవేశ్వర మందిరంలో అత్యంత వైభవో పేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే నెలలో జరిగే జగన్మాత శ్రీ అక్కమహాదేవి, విశ్వగురు శ్రీ బసవేశ్వరుని జయంతోత్సవాలను (వేడుకలను) కూడా కనీ వినీ ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహించాలని లింగాయత్ సమాజ్ సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్ శెట్కార్, సుభాష్ రేకుళగి, అక్కనబళగ అధ్యక్ష, కార్యదర్శులు నిర్మలా కౌళాస్, పద్మజ ఉలిగడ్డతో పాటు

బస్వరాజ్ మడపతి,నాగేంద్రప్ప ఎంపల్లి, శేఖర్ భేండి, సోమశేఖర్ పాటిల్, అప్పారావు గూనెల్లి, సంగప్ప ఉల్లిగడ్డ, అశోక్ కుమార్ బశెట్టి, శివరాజ్ షాపూర్, శేఖర్ ఉల్లిగడ్డ, రాజకుమార్ హరసూర్, నరహరి అడకి, రాజు కంకాల్, స్వప్న సౌది, లక్ష్మీ భద్రాకర్ తో పాటు అన్ని విభాగాల సభ్యులు పాల్గొన్నారు.





## తుమ్మనపల్లిలో రంజాన్ కానుకల పంపిణీ

ఝరాసంగం. మార్చ్ 20.మనం. న్యూస్: ఝరాసంగం మండలం తుమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం నిరుపేద ముస్లింలకు రంజాన్ కానుకలను. తుమ్మన్ పల్లి. కాంగ్రెస్ పార్టీ నాయకులు  అందజేశారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని గ్రామంలోని పేద కుటుంబాలకు అవసరమైన వస్తువులతో కూడిన రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా విలేజ్ ప్రెసిడెంట్ టీ. నవాజ్ రెడ్డి, కేతకి సంగమేశ్వర డైరెక్టర్ ఎంపీ. నవాజ్ రెడ్డి, కే. శ్రీనివాస్ రెడ్డి, పి. కిష్టా రెడ్డి, ఎం.డి. రోషన్, ఎం. జైపాల్ రెడ్డి, ఎం. మైపాల్ రెడ్డి, ఏ. రాజు రెడ్డి, ఉమ్మర్ ఖాన్, కే. బక్క రెడ్డి, యాదవ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు ప్రతి సంవత్సరం రంజాన్ కానుకలు అందజేస్తూ వస్తున్నామని, భవిష్యత్తులో కూడా ప్రజలకు అండగా ఉంటామని నాయకులు తెలిపారు. కానుకలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చేయి

**విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు చెప్పేదొకటి, చేసేదొకటి ఇచ్చిన హామీలను కూడా అమలు చేయని కాంగ్రెస్ సర్కారు**

**ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు టీ రాజేష్**



జహీరాబాద్ మార్చి 20 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారంనాడు ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెటులో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి మొండి చేయి చూపించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి రాజేష్ మండిపడ్డారు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో భారీ హామీలు, గొప్ప పదజాలం వినిపించినా, క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపలేదని ఆయన ధ్వజమెత్తారు. బడ్జెట్ ప్రసంగంలో నాణ్యమైన విద్య', 'అంతర్జాతీయ ప్రమాణాలు, డిజిటల్ అభివృద్ధి' వంటి పదజాలంతో మాయాజాలం సృష్టించిన ప్రభుత్వం, వాస్తవంగా మాత్రం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యమే కాకుండా నిర్వీర్యం చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజేష్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మొత్తం రూ.3,24,234 కోట్ల బడ్జెటు విద్యకు కేవలం రూ.26,674 కోట్లు (8.22%) మాత్రమే కేటాయించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో మొదటి బడ్జెటులోనే 15 శాతం కేటాయిస్తామని, చెప్పిన హామీని కూడా నిలబెట్టుకోలేక పోయిందన్నారు. మండలానికి ఒక ఇంటర్నేషనల్ పాఠశాల పేరుతో చేసిన ప్రకటనలు కూడా కేవలం ప్రచారమేనని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో రూ.5000 కోట్లు కేటాయించినప్పటికీ, విద్యా కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా సరైన ప్రణాళిక లేకపోవడం గమనార్హమని తెలిపారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరుస్తూ, ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్తున్న ప్రభుత్వం చర్యలను తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిపుల విషయంలో ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీ రాజేష్ ఆరోపించారు. రూ.4,343 కోట్లు కేటాయించినట్లు చెప్పినా, గత బకాయిలపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని పేర్కొన్నారు. సుమారు రూ.9,500 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయిన పరిస్థితిలో, వాటి చెల్లింపుపై ప్రణాళిక లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి అంశంలోనూ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. నిరుద్యోగం పెరుగుతున్న వేళ ఖాళీ పోస్టులు భర్తీ చేయకుండా, 'స్కిల్ డెవలప్మెంట్' పేరుతో బాధ్యత తప్పించుకోవడం దారుణమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కానీ కేవలం రూ.100 కోట్లు మాత్రమే రీనోవేషన్కు కేటాయించడం సరిపోదని ఆయన ప్రశ్నించారు. గురుకులాలు, కేజీబీవీలు, సంక్షేమ హాస్టళ్లలో ఉన్న సమస్యలపై బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వర్షం వచ్చినప్పుడు కురిసే గదులు, సరైన ఆహారం లేని పరిస్థితులపై ప్రభుత్వం మౌనం వహించడం దురదృష్టకరమన్నారు. మొత్తానికి, బడ్జెట్ విద్యారంగంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టంగా బయట పెడుతోందన్నారు.ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు నెలకు రూ. 2000 స్కాలర్షిప్ వంటి ప్రకటనలు ఉన్నా, వాటి అమలుపై స్పష్టత అవసరమని పేర్కొన్నారు. తక్షణమే ఈ డిమాండ్లను బడ్జెటులో చేర్చి, సవరణలు చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు కనీసం 30 శాతం నిధులు కేటాయింపు చేయాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిపులను  తక్షణమే చెల్లించాలని, ప్రభుత్వ యూనివర్సిటీలకు తక్షణ నిధుల విడుదల చేసి, ఖాళీ టీచర్, అధ్యాపక పోస్టుల భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి కూడా డిమాండు చేశారు. ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ల పరిశ్రమ యూనిట్‌లో సిఐటియు ఘనవిజయం

**ఈ విజయం మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ల పరిశ్రమ కార్మికులకు అంకితం**

**ప్రలోభాలకు లొంగకుండా, భయాందోళనకు గురి కాకుండా ఐక్యంగా నిలబడిన కార్మికులకు జేజేలు**

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**





జహీరాబాద్ మార్చి 20 మనం న్యూస్: మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ల పరిశ్రమ యూనిట్ లో శుక్రవారంనాడు జరిగిన గుర్తింపు  కార్మిక సంఘం ఎన్నికల్లో సిఐటియు ఘనవిజయం సాధించింది. ఈ విజయం పట్ల సంతోషం, హర్షం వ్యక్తం చేస్తూ కార్మికులు భారీగా విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ ఈ విజయం కార్మికుల ఐక్యతకు నిదర్శమని, ఈ విజయాన్ని ట్రాక్టరు ప్లాంట్ కార్మికులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. కార్మికుల వేతన ఒప్పందం, సౌకర్యాల సాధన విషయంలో సిఐటియు కట్టుబడి ఉంటుందని స్పష్టీకరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూడా తప్పకుండా అమలు చేస్తామని ఆయన  సుస్పష్టం చేశారు. కార్మికులు ఇదే ఐక్యతను భవిష్యత్తులోనూ చాటాలని, అందుకు సిఐటియు కార్మికులకు అన్ని రకాల పోరాడుతుందని ఆయన భరోసానిచ్చారు.మహేంద్ర అండ్ మహీంద్రా ట్రాక్టర్ల పరిశ్రమలో వరుసగా రెండుసార్లు గెలవడం కార్మిక ఐక్యతకు నిదర్శనమని ఆయన ఉద్ఘాటించారు. కార్మికులను ఎన్నో రకాలుగా బిఆర్టీయు యూనియన్ ప్రలోభాలకు గురి చేస్తూ, బెదిరింపులకు గురిచేసినా భయపడకుండా కార్మికులు ముక్తాకంఠంతో సిఐటియుకు ఘనవిజయం సాధించి పెట్టిన కార్మిక వర్గానికి జేజేలు తెలియజేశారు. ఈ విజయం పట్ల యావత్ కార్మిక వర్గం సంతోషం, హర్షం వ్యక్తం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం, ఉపాధ్యక్షులు మానిక్, జహిరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ సిఐటియు కన్వీనర్ ఎస్. మహిపాల్ యాదవ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి మహేశ్వర్, యూనియన్ నాయకులు గణేష్, వంశీకృష్ణ, ఇతర యూనియన్ల నాయకులు రాజిరెడ్డి, సిహెచ్ నరేష్, నర్సయ్యా, నారాయణ, సందీప్ రెడ్డి, రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ ట్రాక్టర్ల పరిశ్రమలో మొత్తం  408 ఓట్లకు గాను పోలైన ఓట్లు 407 ఓట్లలో, సిఐటియుకు 217, బిఆర్ టియుకు 190 ఓట్లు పోలయ్యాయి. బిఆర్ టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు పై సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు  విజయం సాధించారు.